విత్తన షాపులో రికార్డులను పరిశీలిస్తున్న డీఏవో అభిమన్యుడు

ఎరువులను ఎమ్మార్పీకే విక్రయించాలి

జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు

నెల్లికుదురు, జూన్ 20: రైతులకు ఎరువులను ఎమ్మార్పీకే విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు డీలర్లను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్, లక్ష్మి, శ్రీరామ, ధనలక్ష్మి ఫర్టిలైజర్స్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మేచరాజుపల్లి షాపుల్లో స్థానిక మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డితో కలిసి తనిఖీలు నిర్వహించారు. యూరియా, డీఏపీ నిల్వలను తనిఖీ చేశారు. ఈ-పాస్, గోదాం నిల్వలు సరిపోలి ఉన్నాయా? లేదా?, షాపు నిర్వహణ రికార్డులను పరిశీలించారు. ఎరువులను ఎమ్మార్పీకి విక్రయించని డీలర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అమ్మాలని ఆదేశించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

దంతాలపల్లి: విత్తన డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు ఉంటాయాని మండల వ్యవసాయ అధికారి మంజుఖాన్, ఎస్సై కరుణాకర్ అన్నారు. గురువారం మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో విత్తన దుకాణాలను వారు తనిఖీ చేశారు. విత్తన డీలర్లు అధీకృత, నాణ్యమైన విత్తనాలను విక్రయించాలన్నారు. రైతులకు తప్పనిసరి బిల్లులు చెల్లించాలన్నారు. నిషేధిత, నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనుమతి లేకుండా విక్రయిస్తున్న 26 లీటర్ల గడ్డిమందును స్వాధీనం చేసుకున్నారు. ఏఈవోలు దీక్షిత్‌కుమార్, రామకృష్ణ, శిరీష, పోలీస్‌లు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నివాళులర్పిస్తున్న రెడ్యానాయక్

నర్సింహులపేట, జూన్ 20: మండలంలోని జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తతండాకు చెందిన భూక్యా హుస్సేన్ (60)గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ హుస్సేన్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీటీసీ నాయకి, లింగ్యానాయక్, రంగ, సరోజ, కృష్ణ, బోడ్క, లింబ్యా, వెంకన్న ఉన్నారు.

మెగా డీఎస్సీ నిర్వహించాలి

కేసముద్రం, జూన్ 20: రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ఖాళీలు, ఉపాధ్యాయ పోస్టులతో కలిపి మెగా డీఎస్సీ వేయాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి విభాగం నాయకుడు మంద ప్రవీణ్ ఒక ప్రకటనలో కోరారు. ఇటీవల నిర్వహించిన టెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు చదువడానికి సమయం లేనందున వారి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని డీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలని కోరారు. డీఎస్సీ పరీక్షను వాయిదా వేసి పోస్టులు పెంచడం వల్ల ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **దండెం కనకతార** W/o: **దుర్గయ్య, వయస్సు** :46సం॥లు, **వృత్తి:** గృహిణి, **నివాసం:** ఇ.నె. 2-3-26/7, సుభాష్‌వీధి, డోర్నకల్ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు వార్లీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: గ్రామపంచాయితీ డోర్నకల్ మండలం, మండల పరిషత్తు డోర్నకల్, జిల్లా జిల్లా పరిషత్తు మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్ సబు రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలోని గల డోర్నకల్ గ్రామములోని గ్రామపంచాయితీ డోర్ నెం. 2-3-26/7, నకు చెందిన RCC కప్పు గల గృహమువిస్తీర్ణము : 328-00 చ॥ఫీట్లు , **డాక్యుమెంట్ నెం. 5061/2015.** గృహముతో మొత్తం స్థల విస్తీర్ణము : 91.72 చ॥గ॥ సమము 76.67 చ॥మీ॥ గా గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:**జి.పి. రోడ్డు, **పడమర :** కొండెపాక యాజిన్ గారి గృహము, **ఉత్తరం :** దండెం రాజయ్య గారి జియింట్ గోడ మరియు గృహము, **దక్షిణము :** తురుక భాగ్యలక్ష్మి గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ఏఐకేఎంఎస్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కొత్తగూడ, జూన్ 20: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 26న నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీసంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా జనరల్ కౌన్సిల్ వాల్ పోస్టర్‌ను ఆ సంఘం రాష్ట్ర నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగే కౌన్సిల్స్‌ను జయప్రదం చేయాలన్నారు. దేశం, రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కేటాయించడంలో ప్రభుత్వాలు తమ బాధ్యతను విస్మరించాయన్నారు. మార్కెట్ వ్యవస్థను కొద్దిమంది బడా వ్యాపారులు, పెట్టుబడిదారుల చేతిలో పెట్టి వ్యవసాయ రంగాన్ని ప్రైవేటీకరణ చేస్తున్న పార్టీలను నిలదీయాలన్నారు. యాదగిరి, యుగేంధర్, సురేందర్, జగ్గారావు, ప్రభాకర్, లక్ష్మి, వెంకన్న, సమ్మయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

లీజు / కిరాయి

★ HNK, అదాలత నుండి K.L.N. రోడ్‌కు వెళ్ళే మెయిన్ రోడ్, (S.V.కాలనీ) రోడ్ నెం.5, 1st, 2nd, 3rd అంతస్థుల భవనం 1650Sft కిరాయికి/ లీజు ఇవ్వబడును. (న్యూ బిల్డింగ్) సంప్ర ॥ 9502879612.
KMM_11687

PASSPORT MISSING

★I, **ALIZAH, D/o. Late. MOHAMMED MANSOOR ALI,** Age: 19 yrs, Lost my **Passport No. M4450978,** while travelling on 14-6-2024 by Auto Rickshaw from Subedari to Kazipet of Hanmakonda District. and I am unable to trace is and it is lost, If anyone see my Passport please inform R/o. H.No. 35-2-613, Balaji Colony, Road No.1, Gopalpuram, Hanamkonda, Hanumakonda Dist.-506001.
NTW-00

PASSPORT MISSING

★I, **AMENA, D/o. Late. MOHAMMED MANSOOR ALI,** Lost my **Passport No. K8423239,** while travelling on 14-6-2024 by Auto Rickshaw from Subedari to Kazipet of Hanmakonda District. and I am unable to trace is and it is lost, If anyone see my Passport please inform R/o. H.No. 35-2-613, Balaji Colony, Road No.1, Gopalpuram, Hanamkonda, Hanumakonda Dist.-506001.
NTW-00

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

పేరు మార్పు

ములుగు జిల్లా, మంగపేట మండలం, కొత్తమల్లూరు (కొత్త బెస్తగూడెం) గ్రామానికి చెందిన **కుర్స మల్లమ్మ** అను నేను **కొర్స దూలమ్మ** గా పేరు మార్చుకున్నాను. 20-06-2020వ తేదిన అఫిడవిట్ ప్రకారం లాయరు టి.వసంత రావు గారి ద్వారా మార్చుకోవడం జరిగింది.

CHANGE OF NAME

★I, **KOYYALA SADANAND** (New Name), R/o. H.No. 2-88/2, Shapur, Sangem, Warangal Dist.-506310, T.G., **KOYYALA SADAIAH** (Old name), hence forth be Changed as **KOYYALA SADANAND** for all perpose.
NTW-7702

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి కృషి చేయాలి

- ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్
- కలెక్టర్, అధికారులతో సమావేశం

మహబూబాబాద్: సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్

మహబూబాబాద్, జూన్ 20: షెడ్యూల్డ్ కులాల ఆర్థికాభివృద్ధికి అధికారులు కృషి చేయాలని ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. గురువారం డీవోసీలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని, వారి అభివృద్ధికి ప్రణాళికల రూపకల్పనకు పాటుపడాలన్నారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా చూడాలని, కమిషన్‌కు ఏదైనా కేసును విచారించే సమయంలో సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయని, ఏ చిన్న సమస్యనైనా నిర్లక్ష్యం చేయవద్దన్నారు. జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. ఎక్కడా హక్కుల ఉల్లంఘన జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులను తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ ఎర్రయ్య, డీఎంహెచ్‌వో కళావతి బాయి, అంబరీష, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

గిరిజన భూములకు రక్షణ కల్పించాలి

మహబూబాబాద్ రూరల్: జిల్లాలోని గిరిజన భూములకు అధికారులు రక్షణ కల్పించాలని లంబాడా హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) జిల్లా అధ్యక్షుడు బోడ రమేశ్ కోరాడు. గురువారం కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ సమస్యలపై సమీక్ష నిర్వహించేందుకు వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా గిరిజనులు నివాసముంటున్నారని, అనేక గిరిజన సమస్యలున్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. గిరిజన ఉద్యోగులపై మానసిక వేధింపులు, పని ఒత్తిడి ఉంటుందని, అనేక భూములు అన్యాక్రాంతం అయ్యాయని, వాటికి రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో భూక్యా శ్రీను, రాధ, అనసూర్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

హుస్సేన్ నాయక్‌కు సన్మానం

దంతాలపల్లి: మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్‌ను బీజేపీ నాయకులు కలిసి, శాలువాతో సన్మానించారు. అనంతరం బొడ్లాడ స్టేజీ వద్ద ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములను తమకు ఇప్పించాలని బాధితులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. చీకటి మహేశ్‌గౌడ్, పూర్ణచందర్, శ్రీనివాస్, మురళి, సాయికుమార్, ప్రవీణ్, దిలీప్‌రెడ్డి, ఉమేశ్, రాణిరెడ్డి, అర్జున్, యుగేంధర్ పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న మోదీ

సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి చంద్రన్న

బయ్యారం, జూన్ 20: కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్రంలోని మోదీ సర్కార్ కార్మిక వర్గాన్ని బలహీన పరుస్తున్నదని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో కామ్రేడ్ జక్కుల యాకయ్య అధ్యక్షతన నిర్వహించిన ఐఎఫ్‌టీయూ 2వ మహాసభలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ సంస్థలకు జపం చేస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గంతో వెట్టి చాకిరీ చేయింస్తున్నదని తెలిపారు. రైతాంగానికి వ్యతిరేకంగా తెచ్చిన చట్టాలకు ఢిల్లీలో చేసిన ఉద్యమానికి మోదీ తలవంచక తప్పలేదన్నారు. దేశంలో 40 కోట్ల మంది సంఘటిత, అసంఘటిత కార్మికులు ఏ హక్కులు లేకుండా జీవిస్తున్నారని, వారి హక్కులను కాపాడుకోవాలన్నారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్ల కంటి సూర్యం మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సత్యం, నాగరాజు, సాంబయ్య, వెంకన్న, పూర్ణ, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

తొర్రూరు, జూన్ 20: డయల్ యువర్ డీఎం కార్యక్రమం ఈ నెల 21 నిర్వహించనున్నట్లు తొర్రూరు ఆర్టీసీ డిపో ఎస్‌టీఐ తెలిపారు. శుక్రవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు జరిగే కార్యక్రమంలో డిపో అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు, ట్రాఫిక్ సంబంధించిన సమస్యలపై విలువైన సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. సెల్ నంబర్ 99592 26053కు ప్రయాణికులు ఫోన్ చేసి తెలుపాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

డోర్నకల్, జూన్ 20: డోర్నకల్, మరిపెడ, చిన్నగూడూరు మండలాల్లో దాశరథి మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా తాత్కాలిక పద్ధతిలో ఉద్యోగిగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కంపెనీ చైర్మన్ కొప్పుల కళావతి, వైస్ చైర్మన్ బోడ విజయ, డోర్నకల్, మరిపెడ, చిన్నగూడూరు ఎంపీఎంలు మాలోత్ శంకర్, బానోత్ రాములు, కొండ పాపయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకొనే వారు గుర్తింపు పొందిన అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్, అగ్రికల్చర్ మార్కెటింగ్, అగ్రికల్చర్ బిజినెస్ మేనేజ్‌మెంట్, అగ్రికల్చర్ డిప్లొమా కలిగి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు 21 నుంచి 35 ఏండ్ల వయస్సు ఉండాలని, వ్యవసాయ రంగంలో అనుభవం తప్పనిసరి అన్నారు. గ్రామీణ ప్రాంతం వారు, ద్విచక్ర వాహనం, స్థానిక మండలాలకు చెందిన వారై ఉండాలన్నారు. దరఖాస్తు చేసి, ఈ నెల 26 బుధవారం సాయంత్రం 4 గంటలలోపు ప్రగతి మండల సమాఖ్య కార్యాలయంలో అందజేయాలన్నారు.

కేజీవీబీ ఏర్పాటుకు హాస్టల్ పరిశీలన

నర్సింహులపేట, జూన్ 20: దంతాలపల్లి మండలంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న కేజీవీబీ పాఠశాల కోసం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లోని బాలికల హాస్టల్‌ను గురువారం జీసీడీవో విజయకుమారి పరిశీలించి మాట్లాడారు. దంతాలపల్లి మండలంలో నూతనంగా ఏర్పాటైన కేజీవీబీ పాఠశాలలో 6,7 తరగతుల్లో బాలికలకు అడ్మిషన్లు తీసుకున్నామని, త్వరలో పాఠశాల ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

అక్రమంగా నిల్వచేసిన ఇసుక వేలం

నర్సింహులపేట, జూన్ 20: మండలంలోని కౌసల్యదేవిపల్లి, బొజ్జన్నపేటలో అక్రమంగా నిల్వు ఉంచిన ఇసుకను గురువారం తహసీల్దార్ నాగరాజు వేలం వేశారు. కౌసల్యదేవిపల్లి గ్రామంలో 15 ట్రాక్టర్ల ఇసుకను రూ.27,750కు ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, బొజ్జన్నపేటలోని 22 ట్రాక్టర్ల ఇసుక ట్రీప్‌లను ఇస్సపల్లి అనిల్ రూ.22,750లకు వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఆకేరువాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అంజయ్య

మహిళల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అంజయ్య

మహబూబాబాద్, జూన్ 20: మహిళల ఆర్థిక ఎదుగుదలకు కృషి చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడు ఘణపురపు అంజయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వేల్పుల సత్యంనగర్ కాలనీలో దైవకృప వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 100మంది మహిళలకు కుట్టు మిషన్, మగ్గం వర్క్, జ్యూట్, లెదర్ బ్యాగుల తయారీకి శిక్షణనిచ్చి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి విజయాస్ దవాఖాన నిర్వాహకులు బానోత్ రాము, విజయశ్రీతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 300 మంది మహిళలకు పైగా కుట్టుమిషన్, జ్యూట్, లెదర్ బ్యాగుల తయారీ, మగ్గం వర్కును దైవకృప వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు బానోత్ పార్వతి లోకేశ్ నేర్పించడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీపీవో వీరన్న, శ్యామల వెంకట్‌రెడ్డి, స్వరూప, రాధిక, కవిత, విజయ మహిళలు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న చేస్తున్న ఉపాధ్యాయులు

బదిలీల మార్గదర్శకాలు విడుదల చేయాలి

బయ్యారం, జూన్ 20: గిరిజన సంక్షేమ శాఖలో బదిలీల మార్గదర్శకాల విడుదలపై నిర్లక్ష్యం సరికాదని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బీ హరిసింగ్ రాథోడ్ అన్నారు. గురువారం గిరిజన ఆశ్రమ పాఠశాల ఇర్సలాపురంలో మధ్యాహ్న భోజన సమయంలో వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ శాఖలో ఐదు వేల మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారని, బదిలీలు, పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ ఆ శాఖ ఉన్నతాధికారులు ఇంకా బదిలీల షెడ్యూల్ విడుదల చేయకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ఒకే పాఠశాలలో పనిచేస్తూ తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, ప్రతి సంవత్సరం బదిలీల ప్రక్రియ కొనసాగించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారంటూ ఆరోపించారు. ఇప్పటికైనా బదిలీల మార్గదర్శకాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడడు కొమురం లాలయ్య, పాఠశాల హెచ్ఎం బీ బాబు, పీజీహెచ్ఎం డీ కోటయ్య, బీ శోభన్‌బాబు, వీరు, రవి, విరన్న, కృష్ణవేణి, రాధిక, హన్మంతు, అంజయ్య, నాగేశ్వరరావు, వాలు, జనార్దన్, హనుమ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యక్షంగా కౌన్సెలింగ్ నిర్వహించాలి

నెల్లికుదురు, జూన్ 20: ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ వల్ల వారికి నష్టం కలిగిందని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కవిత అన్నారు. గురువారం టీపీటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్ అధ్యక్షతన జడ్పీహెచ్ఎస్ ఆలేరులో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పదోన్నతుల ప్రక్రియను ప్రత్యక్ష పద్ధతిలో కౌన్సెలింగ్ ద్వారా నిర్వహించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేసినా, వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా ముందుకు వెళ్లడం సరికాదన్నారు. సమావేశంలో కే భిక్షపతి, జయప్రకాశ్, అనిత, స్రవంతి, హరీశ్, ఇమామ్, ఉదయ్‌కిరణ్, ప్రవీణ్‌కుమార్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కవిత

యువతిని మోసం చేసిన నిందితుడికి పదేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా

మహబూబాబాద్ రూరల్, జూన్ 20: మాయమాటలు చెప్పి ఓ యువతిని పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన నిందితుడికి గురువారం జడ్జి పది సంవత్సరాల జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధించారు. కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మానుకోట సిగ్నల్ కాలనీకి చెందిన మనుబోతుల శిరీషను అదే ప్రాంతానికి చెందిన శ్యామల కార్తీక్ ప్రేమించి పెండ్లి చేసుకుంటానని మోసం చేశాడు. దీంతో శిరీష గడ్డి మందు తాగి హైదరాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందింది. 2017న టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా శ్యామల కార్తీక్‌పై 444, 305 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టి జరిగిన సంఘటన వాస్తవమని గుర్తించి కోర్ట్‌లో చార్జిషీట్ వేశారు. కేసు ట్రయల్ సమయంలో డీఎస్పీ తిరుపతిరావు సూచనలతో సీఐ దేవేందర్ పర్యవేక్షణలో కోర్టు డ్యూటీ ఆఫీసర్ రవీందర్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు. వాదోపవాదాలు విన్న జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్ శ్యామల కార్తీక్‌కు పది సంవత్సరాల జైలుశిక్ష, రూ. 10వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ రవీందర్ తెలిపారు.

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

మహబూబాబాద్, జూన్ 20: నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, తెలంగాణ అసెంబ్లీలో అమలు చేయొద్దని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ప్లెక్సీ ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 73వ షెడ్యూల్డ్ ప్రకారం ఎంప్లాయ్‌మెంట్ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం నిర్ణయించి అమలు చేయాలని కోరారు. సింగరేణి గనుల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించాలని, సహజ మరణానికి రూ.10లక్షలు సైతం చెల్లించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఐఎఫ్‌టీయూ నాయకులు పర్వత కోటేశ్, హలావత్ లింగన్న, ఎండీ జబ్బార్, తెల్లబోయిన లక్ష్మయ్య, కృష్ణ, అల్లి ఏకాంబ్రం, వేణు, రాము, సైదులు, పట్టాభి, మల్లేశం పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న గుడుంబా, బెల్లం, పటికను చూపుతున్న ఎక్సైజ్, సివిల్ పోలీసులు

గుడుంబా స్థావరాలపై దాడులు

డోర్నకల్, జూన్ 20: గుడుంబా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, పోలీసుల ఆధ్వర్యంలో గురువారం మండలంలోని మల్లాయకుంట తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 30 లీటర్ల గుడుంబా, 250 కిలోల బెల్లం, 30 కిలోల పటిక స్వాధీనం చేసుకొన్నారు. 1200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, ముగ్గురిపై కేసు నమోదు చేశారు. దాడుల్లో ఎస్సై తిరుపతి, కానిస్టేబుల్ కృష్ణ, జావీద్, శివ, ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రూ నాయక్

ఘనంగా సీఎస్ఐ పీఠాధిపతి పట్టాభిషేక 3వ వార్షికోత్సవం

హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రూనాయక్

డోర్నకల్, జూన్ 20: డోర్నకల్ చర్చి ఆఫ్ సౌత్ ఇండియా (సీఎస్ఐ) 9వ పీఠాధిపతి రెవరెండ్ కోడిరెక్కా పద్మారావు పట్టాభిషేకం 3వ వార్షికోత్స